నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వరంగల్ హనుమకొండ

బుధవారం 11 అక్టోబర్ 2023 | WEDNESDAY, OCTOBER 11, 2023 | WARANGAL HANUMAKONDA | పేజీలు PAGES : 16


హనుమకొండలోని సమీకృత కలెక్టరేట్





- వరంగల్‌లో అతిపెద్ద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్
- మెగా వస్త్ర నగరిగా కాకతీయ టెక్స్‌టైల్ పార్కు
- నర్సంపేటలో ప్రభుత్వ వైద్య కళాశాల
- వర్ధన్నపేటలో 100 పడకల దవాఖాన
- హనుమకొండలో అందుబాటులోకి పాలనాసౌధం
- పరకాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటుతో ప్రత్యేక గుర్తింపు

## ప్రజలకు చేరువైన పాలన

### అభివృద్ధి బాటలు.. అద్భుత ప్రగతి

పల్లె, పట్టణ ప్రగతితో మారిన రూపురేఖలు

# చిన్న జిల్లాలు ప్రగతి ఖిల్లాలు

*చిన్న జిల్లాలతో ప్రగతి పరిఢవిల్లుతోంది. జిల్లాల పునర్విభజనతో ప్రజలకు పాలన చేరువైంది. ప్రజల ముంగిట్లోకి పాలన తీసుకురావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం 2016 అక్టోబర్ 11 నుంచి కొత్త జిల్లాలు ఏర్పాటు చేసింది. మొదట వరంగల్ అర్బన్, రూరల్ జిల్లాలు ఏర్పాటు కాగా, ఆ తర్వాత కొద్ది మార్పులతో 2022 ఆగస్టులో వరంగల్, హనుమకొండ జిల్లాలు ఉనికిలోకి వచ్చాయి. చిన్న జిల్లాలతో అభివృద్ధికి బాటలు పడి అద్భుత ప్రగతిని సాధించాయి. వరంగల్‌లో అతిపెద్ద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మితమవుతుండగా, మెగా వస్త్ర నగరిగా కాకతీయ టెక్స్‌టైల్ పార్కు నిలువనుంది. నర్సంపేటలో ప్రభుత్వ వైద్య కళాశాలకు, వర్ధన్నపేటలో 100 పడకల దవాఖానకు అడుగులు పడ్డాయి. హనుమకొండలో అత్యద్భుత పాలనా సౌధం అందుబాటులోకి వచ్చింది. పరకాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటుతో ఆ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు వచ్చినట్లయ్యింది.*

**- వరంగల్, అక్టోబర్ 10(నమస్తే తెలంగాణ ప్రతినిధి)/వరంగల్ (నమస్తేతెలంగాణ)**

2లో





మెగా టెక్స్‌టైల్ పార్క్ బోర్డ్

### కొత్త జిల్లాలతో అందరికీ మేలు..



రాయపర్తి, అక్టోబర్ 10 : కొత్త జిల్లాలతో అందరికీ మేలు జరిగింది. జిల్లాల విభజన కాకముందు ప్రభుత్వ ఉద్యోగులు పని చేయాలంటే ఎంతో ఇబ్బందికరంగా ఉండేది. పూర్వ వరంగల్ జిల్లా మరిపెడ బంగ్లా నుంచి మంగపేట మండలం, జనగామ, పెంబర్తి నుంచి మొదలుకుని హసన్‌పర్తి, మహబూబాబాద్, భూపాలపల్లి మండలంలోని శివారు గ్రామాలతో కలిపి ఎంతో విశాలంగా ఉండేది. దీంతో ఉద్యోగులు డ్యూటీలు చేసేందుకు నరకయాతన అనుభవించేది. కుటుంబం ఉండేది రాయపర్తిలో.. మేము మంగపేటలో పనిచేయాలంటే ఇబ్బంది అయ్యేది. అంతేగాక జిల్లా పెద్దదిగా ఉండడం వల్ల ప్రజలకూ సేవలు అందకపోయేవి. చిన్న జిల్లాలు ఏర్పడ్డాక ఆ బాధలన్నీ తప్పినయ్. ఇప్పుడు సొంత జిల్లాలో ఉద్యోగాలు చేస్తున్నరు.

**- మహ్మద్ ఉస్మాన్, విశ్రాంత ఆబ్కారీ ఉద్యోగి**



వరంగల్‌లో నిర్మాణంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్



కార్యక్రమంలో మాట్లాడుతున్న న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ చైర్మన్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ కోమల్‌కపూర్, పక్కన డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి

## 2070 నాటికి అణు ఇంధనం ముఖ్యపాత్ర

- మధ్య పేజీలో

- న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ చైర్మన్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ కోమల్‌కపూర్
- ఆర్‌ఈసీల శ్రేణిలో వరంగల్ నిట్ మొదటి స్థానం
- పరిశోధన, ఆవిష్కరణలకు ప్రోత్సాహమే లక్ష్యం
- స్టార్టప్‌లు, పరిశోధనా కేంద్రాల కోసం రీసెర్చ్ పార్క్ : నిట్ డైరెక్టర్ సుబుధి
- ఘనంగా నిట్ 65వ వ్యవస్థాపక దినోత్సవం

## జనగామకు ప్రగతి ప్రదాత

IV

- 16న ముఖ్యమంత్రి కేసీఆర్ రాక
- ఉమ్మడి జిల్లాలో తొలి ఎన్నికల శంఖారావాన్ని పూరించనున్న సీఎం
- నేడు పట్టణంలో నియోజకవర్గ స్థాయి సమన్వయ సమావేశం
- పాల్గొననున్న మంత్రులు హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు, బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ పల్లా, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి
- బీఆర్‌ఎస్ 2 సభల కోసం ఏర్పాట్లు.. వికాస్‌నగర్ వద్ద కేసీఆర్ బహిరంగ సభ

## అపార్ట్‌మెంట్‌వాసులకు అండగా ఉంటా..

3

- సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
- ఇప్పటికే తూర్పులో కోట్లాది రూపాయల అభివృద్ధి
- రానున్న రోజుల్లో మరిన్ని మౌలిక వసతులు
- ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్
- నన్నపునేనిని గెలిపించుకుంటామని కాలనీవాసుల ఏకగ్రీవ తీర్మానం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే నన్నపునేని



రాములునాయక్ తండాలో బీఆర్‌ఎస్‌లో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

## దేశానికి రోల్‌మాడల్‌గా తెలంగాణ

3

- అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో నంబర్‌వన్
- కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా
- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి
- బీఆర్‌ఎస్‌లో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానం